

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


శుక్రవారం 22 డిసెంబర్ 2023


## చాణక్య నీతి శాస్త్రం పై గరికపాటి ప్రవచనాలు

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : సిద్దిపేట ధార్మిక ఉత్సవ కమిటీ




వివరాలు 4లో


## ప్రిన్సిపాల్‌ను... సస్పెండ్ చేయాలి




వివరాలు 5లో


## రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలకు సూచించారు.




వివరాలు 8లో


# అధికారం ఇస్తే... పందికొక్కుల దోచుకున్నారు..!

- మిట్టపల్లి గ్రామంలో యదేచ్ఛగా భూకబ్జాలు
- గ్రామపంచాయతీ నిధులను కూడా దుర్వినియోగం చేశారు
- సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి మిట్టపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి ఆమె కుమారుడు వంగ ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలి
- తల్లి సంతకాలను ప్రజలు చేసిన గొప్ప తనయుడు ప్రవీణ్ రెడ్డి
- వంగ ప్రవీణ్ రెడ్డి ఆస్తులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం
- భూ కబ్జాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు పేరు కూడా ఉన్నట్లు అనుమానం
- జిల్లా కలెక్టర్ తో సహా అధికారులందరూ స్పందించాలి




సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్ధిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ప్రజలు అధికారమిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రజాప్రతినిధులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ విలువైన ప్రభుత్వ భూములను పందికొక్కుల్లాగా కబ్జా చేశారని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడడంతో పక్కనే ఉన్న మిట్టపల్లి గ్రామంలోని భూములకు మంచి డిమాండ్ వచ్చిందని అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన ప్రజాప్రతినిధులే దొంగలుగా మారి అట్టి ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా కబ్జా చేసి రికార్డులకు ఎక్కించుకున్నారని మండిపడ్డారు.


వివరాలు 2లో


## తూప్రాన్‌లో సర్వ సభ్య సమావేశం

ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అరుంధతి

మల్లప్ప కుంట ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలి




తూప్రాన్: మేజర్ న్యూస్ బుధవారం తూప్రాన్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గడ్డి సప్న ఆధ్వరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్ష జరిపారు. తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ శివారులో గల మల్లప్పకుంట శిఖం భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి గోడ నిర్మించారని, ఆక్రమాదారులపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎఈ అనురాధను ప్రశ్నించారు. మల్లప్ప కుంట శిఖాన్ని ఆక్రమించిన వ్యక్తులకు నోటీసులు అందజేశామని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శరణ్య భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఇస్తే...

## పందికొక్కుల దోచుకున్నారు..!



*మొదటిపేజీ తరువాయి...*

అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లుగా వ్యవహారించారని అన్నారు. మిట్టపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి కుమారుడు వంగ ప్రవీణ్ రెడ్డి భారీ అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మి సంతకాన్ని ఆమె తనయుడు వంగ ప్రవీణ్ రెడ్డి ఫోర్జరీ చేశారని అన్నారు. సుడ మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని మిట్టపల్లి గ్రామానికి చెందిన గుట్టలను కూడా మింగేసారని భూకబ్జాలకు పాల్పడ్డారని అన్నారు. గ్రామంలోని సర్వే నంబర్లు. 315/1నుండి 315/9, 333, 321/ఆ, 312/1, లలో వంగ ప్రవీణ్ రెడ్డి మారెడ్డి రవీందర్ రెడ్డి వారి అనుచరుల పేరుతో రికార్డులలో నమోదు చేసుకున్నారని అన్నారు. మిట్టపల్లి భూకబ్జాలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్ ప్రమేయం ఉన్నట్లు కూడా తెలుస్తుందని అన్నారు. ఫోర్జర్ చేసిన సంతకంతో గ్రామపంచాయతీ నిధులను కూడా వంగ ప్రవీణ్ రెడ్డి కాజేసారని అన్నారు. వీటితోనే భారీ ఆస్తులను వంగ ప్రవీణ్ కూడా పెట్టినట్లు ఆయన ఆస్తులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అధికారం దుర్వినియోగానికి పాల్పడిన గ్రామ సర్పంచ్ లక్ష్మి సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి వంగ ప్రవీణులపై జిల్లా కలెక్టర్ విచారణ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశద్. నాజ్జూ. ఫయాజ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


## జిల్లా కలెక్టర్ రాజర్షి షా .



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఇంటర్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల నీ ,మెదక్ జిల్లా ను, రాష్ట్రనీ లోనే మొదటి స్థానం లో ఉంచాలని ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంటర్ కాలేజ్ అధికారులను అదేశించారు.స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో గురువారం ఇంటర్ కళాశాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో రెండు నెలల్లో పబ్లిక్ పరీక్షలు దగ్గర గా ఉన్నాయని విద్యార్థులు, తల్లితండ్రులు , అధ్యాపకులు సమిష్టిగా ఇంటర్ లో మంచి పలితలకోసం ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు , ఫోన్ ఇతర సోషల్ మీడియా లకు దూరం గా ఉండి తల్లితండ్రుల కష్టానికి ఫలితం అందించాలన్నారు .మెదక్ జిల్లా లో ఉన్న అన్ని కళాశాలల్లో ఈ నెల 28 న పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలని, విద్యార్థులను ఃఅఆ గ్రూప్ గా విబజించమని ,అ,ఆ గ్రూప్ విద్యార్థుల తల్లిదండ్రులు కచ్చితంగా హజరు కావాలన్నారు. జనవరి 1 వ తేదీ నుంచి ఇంటర్ విద్యార్థుల లకు స్పెషల్ స్టడీ అవర్స్ ,స్పెషల్ స్లీప్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు.డిసెంబర్ నెలాఖరు వరకు సిలబస్ పూర్తి చేయాలన్నారు.మెదక్ జిల్లా లో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ అందించమన్నారు.చదువుల్లో వెనకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్నారు.విద్యార్థులు పరీక్షల్లో ఉతిర్ణత కోసం, సబ్జెక్ట వారీగా, అర్హులైన ,అనుభవం గల సబ్జెక్ట్ నిపుణులు శ్రద్ద చూపాలన్నారు. కళాశాలల్లో తల్లితండ్రుల తో సమావేశాలు ఏర్పాటు చేయాలని, డ్రాప్ఔట్ శాతం తగ్గించలాని కళాశాల అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ రమేష్ జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, డిఇఓ రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో...

## ప్రీ-క్రిస్మస్ వేడుకలు





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హెదరాబాద్లోని శివాజీ ఆడిటోరియంలో గురువారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశంతమైన, రంగు రంగుల గంటలు, నక్షత్రాలతో అలకరించిన ఆడిటోరియం పండుగ శోభను సంత రించుకుంది. స్వాగత వచనాలతో నాంది పలికిని క్రిస్మస్ సంబరాలు, శ్రావ్యమెన పాటలో ఆహూతులందరిలో ఉల్లాసాన్ని నింపాయి. నిండెన పండుగ వాతావరణంలో గీతం విద్యార్థులు ఆలపించిన మనోహరమెన పాటలు, ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలతో వారిలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించారు. తమకున్నది ఇతరులతో పంచుకోవడం, మంచితనాన్ని వ్యాపింప చేయడం వంటి విలువలను నొక్కిచెబుతూ విద్యార్థులు నేటివిటీ సన్నివేశాన్ని నెపుణ్యంగా ప్రదర్శించారు. మానవాళి కోసం ఏసుక్రీస్తు జననం, త్యాగాన్ని చిత్రీకరిస్తూ, ఒక ఆంగ్ల నాటకాన్ని ప్రదర్శించి, క్రిస్మస్ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. క్రిస్మస్ స్ఫూర్తిని తెలిపే కథనం, చిత్రీకరణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.క్రిస్మస్ నిజమైన అర్థం, క్రిస్మస్ చెట్టును అలంకరించే ఆభరణాల ప్రతీకాత్మత– మెరిసే నక్షత్రం, వెండి గంట, పుష్పగుచ్ఛం, కొవ్వొత్తికి శాంతా క్లాజ్ చిలిపి చేష్టలు తో డా పండుగ



ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. పలువురు అదృష్టవంతులు శాంతా క్లాజ్ నుంచి బహుమతులు అందుకున్నారు.దేవుడి గురించి తెలియజేయడానికి ఏసు ఈ ప్రపంచంలోకి వచ్చాడని, ప్రజల నిరీక్షణను, జీవితాన్ని, కాంతిని ఇవ్వడానికి వచ్చాడని పాస్టర్ పీటర్ శామ్యూల్ క్రిస్మస్ సందేశంలో పేర్కొన్నారు. ఎస్ఐసీ – లెఫ్ట్ ఇన్ క్రెస్ట్ను నొక్కిచెబుతూమీతో అంతటా జీవించగలిగేది ఒక వ్యక్తి అయితే, అది ఏసు, ఈ జీవితం ముగిసిన తరువాత, ఆయన పాపానికి మూల్యం చెల్లించాడు కాబట్టి మీతోనే ఉంటాడని, ఇమ్మాన్యుయేల్ అంటే దేవుడు మనతోనే ఉన్నాడ అర్థమన్నారు. ఐక్యతకు ప్రతీకగా నిలిచే క్రిస్మస్ కేక్ను కట్ చేయడంతో సంబరాలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రతి ఒక్కరికీ కేక్, సమోసాలు, చిప్స్ వంటి వాటిని పంచి, అంతా ఒకటిగా కలిసి సంతోపకరమైన క్షణాలను ఆస్వాదించారు. ముగిసిన వర్క్షాప్



గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఆధ్వర్యంలో బయోమెడికల్ పరిశోధనలో ఉపయోగించే చిన్న జంతువుల నిర్వహణ ప్రాథమిక పద్ధతులపై అవగాహన కల్పించడం కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్షాప్లో దేశం నలుమూలల నుంచి సుమారు 450 మంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. మరీ ముఖ్యంగా సిద్ధార్థ ఇన్స్టిట్యూట్, పుల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, జి.పుల్లారెడ్డి కళాశాల, షాదన్ కాలేజి, భారత్ విద్యా సంస్థలు, ప్రతాప్రెడ్డి కళాశాల, గీతం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జంతు నిర్వహణ సూక్ష్మ నెపుణ్యాలపై శిక్షణ పొందారు. ఇది విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, ఆయా విద్యా సంస్థలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెనులో పొందుపరిచిన విధంగా తప్పకుండా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అన్నారు. గురువారం రోజున తెలంగాణ మాడల్ స్కూల్ హుస్నాబాద్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదనే విషయాన్ని కొన్ని విద్యార్థి సంఘాల నాయకులు ఈ మద్య వాగ్వాదం జరిగిన విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా గురువారం మాడల్ స్కూల్ సందర్శించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులతో మాట్లాడారు. మెను ప్రకారం భోజనం పెట్టలేదనే విషయాన్ని కలెక్టర్ గ్రహించి వంట చేసే ఏజెన్సీ వారిని అడగ్గా మార్కెట్లో దొరికిన కురగాయాలను వండు తున్నానని వంటమనిషి భాగ్యలక్ష్మి కలెక్టర్ కి చెప్పగా ఆగ్రహం తో మెను ప్రకారం నాణ్యమైన పద్ధతిలో వండాలనుకుంటే మాత్రమే చెయ్యండి లేకపోతే ఏజెన్సీ ని మార్చాలని ప్రిన్సిపాల్ అన్నపూర్ణ కి తెలిపారు. ఇలా జరుగుతున్న సంఘటనల గుర్చి డిఈఓ, ఎంఈవో, ప్రిన్సిపాల్ విచారణ జరపాలని, ఎంఈఓ తరచు పర్యవేక్షణ చేసి ఇలాంటి పరిస్థితి మళ్లీ పూనారావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు, ఆర్టీఏ కార్యాలయల భవనాల నిర్మాణాలకు సరిపడే స్థలాన్ని అన్వేషణ చెయ్యాలని హుస్నాబాద్ తహసీల్దార్ రవీందర్ రెడ్డి కి తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో మంత్రి నివసించేందూకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలి. మంత్రి నివాసం చుట్టూ ఉన్న గవర్నమెంట్ భూమి విచారణ జరిపి చుట్టు ప్రహరీ గోడ పెట్టాలన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన –బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గంలోని రేండ్లపల్లి బుర్లే ఫంక్షన్ హాల్ లో, కొండాపూర్ మండల్ అనంతసాగర్ గ్రామంలో బోయిని వారి వివాహ వేడుకల్లో మరియు జోగువారి వివాహ వేడుకలు స్థానిక సదాశివపేట ఎన్ గార్డెన్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపిన పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పులిమామిడి రాజన్నగారు వారితో పాటు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అనంతసాగర్ ఎంపీటీసీ రేణుక ప్రభాకర్, కొత్లాపూర్ శ్రీనివాస్, హరీష్, అనిల్ తేలేల్మా రాము, గుణాకర్, వెంకట్, నరేష్, సోమ శంకర్, సాయి చిన్న మహేష్,బీజేపీ నాయకులు తదితర గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## చాణక్య నీతి శాస్త్రం పై గరికపాటి ప్రవచనాలు

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : సిద్దిపేట ధార్మిక ఉత్సవ కమిటీ



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : సిద్దిపేట ధార్మిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23,24,25 వ తేదీలలో చాణక్య నీతి శాస్త్రం పై పద్మశ్రీ చాగంటి ప్రవచనాలు సిద్దిపేట డిగ్రీ కలశాల మైదానంలో ఉంటాయని సంస్థ బాద్యులు పరమేశ్వర్ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజాంలో యువత పెడదారి పట్టడం చూస్తున్నామన్నారు. జీవితం సుఖ శాంతులతో ప్రశాంతంగా సాగిపోయేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు.. గతంలో కూడా అమర్నాథ్ మంచులింగం కూడా ప్రదర్శనకు పెట్టామని తెలిపారు. అలాగే అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం లో అమర్నాథ్ అన్నదాన ట్రస్ట్ ద్వారా 40 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తునమ్మని తెలిపారు. సిద్దిపేట లో చాగంటి ప్రవచనాలు ఈ మూడు రోజుల పాటు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు కార్యక్రమం నడుస్తుందన్నారు... ఆధ్యాత్మిక చింతన కోసం, మనసు ప్రశాంతత కోసం చిన్న పిల్లలనుండి పెద్దవాళ్ళ వరకు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ప్రజలకు అల్పాహారం ఉంటుందని తెలిపారు. సమావేశంలో తిప్ప రాజు మధుసూదన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.... జోగిపేట లో పేదలకు రగ్గుల పంపిణీ



అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రోడ్డు పక్కన నిద్రిస్తున్న నిరుపేదలకు రగ్గులను జిల్లా లయన్స్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ అనంత రెడ్డి , లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. జీఎస్టీ కోఆర్డినేటర్ నరసింహా రాజు ఇచ్చిన బ్లాంకెట్ ఛాలెంజ్ పిలుపుతో లయన్స్ క్లబ్ సభ్యుడు విఠల్ రావు థాండ్లె సహకారంతో రగ్గులను పంపిణీ చేశారు. పట్టణంలోని మార్కెట్ గంజ్, హన్ మాన్ థియేటర్, పబ్బతి హన్ మాన్ దేవాలయం, ప్రభుత్వ ఆసుపత్రి , మున్సిపల్ కాంప్లెక్స్ ప్రాంతంలో చలికి వణికి పోతూ నిద్రిస్తున్న పేదలను గుర్తించి 20 మందికి రగ్గులను అందజేయడం జరిగింది. పేదలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ రాంబాబు, క్లబ్ ఉపాధ్యక్షుడు చంద్రశేకేర్ సభ్యుడు జి.సంతోష్, పోలీసు కానిస్టేబుల్ లు సురేష్ లు పాల్గొన్నారు.

## టి.ఎల్.ఎం ద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకుంటారు

### –డి.అంజయ్య మండల విద్యాధికారి



సదాశివపేట మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఏటిగడ్డ సంఘం ప్రాథమిక పాఠశాల, ఏటిగడ్డ సంఘం (ఎస్సీ కాలనీ) పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ (టీ.ఎల్.ఎం) ఉపయోగించి ఉపాధ్యాయులు బోధించడం వల్ల విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారు మరియు ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు అన్నారు. రెండు పాఠశాలల్లో చక్కటి టీ.ఎల్.ఎం తయారు చేసుకొని చక్కగా బోధిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు వారికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. వివిధ రకాల టీ.ఎల్.ఎం తయారు చేసే బాగా బోధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అక్బర్, వెంకటేశం, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు రాజేశ్వర్, నిరంజన్ లు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ రఫిక్ జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్ జన్మదిన వేడుకలు మండల పరిధిలోని సింగీతం గ్రామంలో గురువారం నాడు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి వారికి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు చల్లగా దీవించాలని ఆశీర్వదించారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనవరి 12న ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలి



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : జనవరి 12న దేశంలో అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరియు ఇతర 16 విద్యార్థి సంఘాలు చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు.గురువారం రోజున స్థానిక పాత బస్టాండ్ అంబెద్కర్ వద్ద చలో ఢిల్లీ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, అందరికీ ఉచిత విద్యా,ఉపాధి కల్పించాలని జనవరి 12 న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 3 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని, ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ విద్యా సంస్థలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందనీ, సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకులను నిర్బంధించే చర్యలు ప్రజాస్వామ్యంలో ఉండరాదన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక జవహార్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో నిరసన తెలిపితే 20వేల రూపాయల జరిమానా విధిస్తామని వైస్ ఛాన్సర్ సర్కులర్ జారీ చేయడం అప్రజాస్వామికమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ఎన్టిఏ ద్వారా అన్ని రకాల జాతీయస్థాయి పోటీ పరీక్షలను కేంద్రమే నిర్వహించాలని చూస్తుందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలన్నీ ఎన్టిఏ నిర్వహించడం ద్వారా అధికార కేంద్రీకృతమై తమిళనాడులో జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ లో అవకతవకలు జరిగిన మాదిరిగా ఇతర పోటీ పరీక్షల్లో జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్ టిఏ అనే ఒకే గొడుగు కింద జాతీయస్థాయి పోటీ పరీక్షలు అన్నీ నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బిసి విద్యార్థులకు ఇచ్చే జాతీయస్థాయి ఫెలోషిప్ లు కోత విధిస్తున్నారని, ఈ కారణం చేతనే జాతీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందరికీ ఉచిత విద్య,అందరికీ ఉపాధి కల్పించాలని చేపట్టబోయే చలో పార్లమెంట్ కార్యక్రమానికి ప్రజాస్వామిక వాదులు అందరూ మద్దతు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్, నాయకులు మహమ్మద్ షారుక్ ఖాన్ , అంజి, అశోక్,పవన్ చందు రాజు తదితరులు పాల్గొన్నారు

# తహశీల్దార్ ఆధ్వర్యంలో బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకుల చేత గురువారం బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 01/01/2024 వరకు 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరు కార్డ్ కు దరఖాస్తు చేసుకోవాలని,అలాగే ఉన్న వాటిలో మార్పులు చేర్పులు చేసుకోవాలని బిఎల్ఓ లు అందరూ గ్రామంలోని ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు వెంకటేశం,ఆందోల్ మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, తహశీల్దార్ శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ విజయ్ కుమార్, గిర్దావర్ లు ప్రభాకర్, రాంచందర్ మరియు సిబ్బంది, మండలంలోని గ్రామాల బిఎల్ఓ లు పాల్గొన్నారు.



# కూరగాయల వ్యాపారులకు అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని గురువారం కూరగాయల మార్కెట్లో వ్యాపారులకు ధర్మ కాంట గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికల కొలతల శాఖ అధికారి మాట్లాడుతూ వ్యాపారులు ఎప్పటికప్పుడు తమ కాంట సరిచూసుకోవాలని వినియోగదారులకు తూకం సరిగా చేసి ఇవ్వాలని మీ యొక్క కాంటకు ఎప్పటికప్పుడు సిల్ వేయించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ కాంటాలను వాడాలని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తూనికల కొలతల శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం మా లక్ష్యం

సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని యం పి యుపియస్ చిన్నా కంజల్ ప్రభుత్వ పాఠశాలలో మేడ్వాన్ స్వచ్ఛంద సమస్త అద్వర్యంలో పార్కర్ హనిపిని ఇండియా వారి సహకారంతో డ్రేనింగ్ హల్ నిర్మాణం పనుల భూమి పూజ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్వాన్ డెరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి సి డబ్లూ సి వెంకటేష్ యస్ యమ్ సి చెర్మెన్ శ్రీనివాస్ వైస్ చెర్మెన్ జహెంగీర్ ఖాన్ గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి గ్రామ ఉప సర్పంచ్ రామ్ చెంద్రారెడ్డి సెక్రటర్ రామకృష్ణన్ సభ్యుడు నాగభూషణం రాములు అబుదుల్ హఫీస్ సమీర్ ఆమదాయ యస్ యమ్ సి సభ్యులు తల్లి తండ్రులు ,ప్రదాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



సంగారెడ్డి మేజర్ న్యూస్: పుల్కల్ మండలంలోని బస్వాపూర్ మాడల్ స్కూల్ విద్యార్థులకు క్రైస్తవ మత బోధనలు చేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి హేప్సిబాను సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ దర్మప్రసార్ కో కన్వీనర్ మదురనేని సుభాష్ చందర్ , సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ద్వారక రవి, దర్మప్రసార్ ప్రముఖ్ మేదరి దివాకర్, గోరక్ష ప్రముఖ్ ప్రభుగౌడ్ తో పాటు కార్యకర్తలు కలిసి డీఈవో కార్యాలయం వద్ద ధర్న నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తు కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, శివ, అరవింద్, శ్రీకాంత్, బజరంగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



జహీరాబాద్/ సంగారెడ్డి, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) లో డాక్టర్ నవీన్ కుమార్, సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది సెమి క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా పవిత్రమైన రోజు డిసెంబర్ 25 కిస్మస్ పండుగను ఎసు క్రీస్తూ జన్మదినంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సెమి క్రిస్మస్ వేడుకల్లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్దిదారులు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి



జహీరాబాద్, మేజర్ న్యూస్: ఈ నెల 28 వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారిచేస్తామని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందేనని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ ప్రకటనను తెలంగాణ రాష్ట్ర పిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ బి.రాచయ్య స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో సుమారు 10 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, డిసెంబర్ 3 నాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై కీలక సూచనలు ఇస్తూ ఈ నెల 28 నుండి అర్హులైన నిరు పేద లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవలని సూచించారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ బి.రాచయ్య కోరారు.

# ఉపరాష్ట్రపతిని కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గు చేటు...

**రాజ్యసభ చైర్మన్ జగదీప్ దస్కర్‌కి బేషరతుగా రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి..మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 21):టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ,రాజ్యసభ సభ్యులు ఉప రాష్ట్రపతి జగదీప్ దంతర్ ని కించపరుస్తూ ఇండియా కూటమి, కాంగ్రెస్ సంబంధించిన అధ్యక్షులు రాహుల్ గాంధీ వీడియో తీసి కించ పరచడం సిగ్గు చేటని చేవెళ్ల పార్లమెంట్ మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాహుల్ గాంధీ చర్యలను ఖండిస్తూ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో డైరీ ఫార్మ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డిలు మాట్లాడుతూ... ఉపరాష్ట్రపతిని ఈ విధంగా వీడియోలు తీయడం అనేది యావత్ భారతదేశాన్ని కించపరిచే విధంగా ఇండియా కూటమి సభ్యులు వ్యవహరించడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ భారత దేశ గౌరవాన్ని దిగజార్చారని, విదేశాల్లో ఉండి చదువుకున్నటువంటి రాహుల్ గాంధీకి భారత దేశ చరిత్ర తెలియదని వారు మండిపడ్డారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దస్కర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పి తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ చరిత్రలో ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా గౌరవ స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ ను అగౌరపరిచిన దాఖలాలు లేవని, జాతీయ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడిలాగా వీడియో తీసి పెట్టడం సిగ్గుచేటు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగినట్లయితే భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ , మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై . శ్రీధర్ , పార్లమెంట్ కన్వీనర్ నారాగుడెం మల్లారెడ్డి , కోకనూర్ మహాలింగంగౌడ్ , బొక్క బాల్ రెడ్డి , కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ , కాడెం సుధాకర్‌డి.లక్ష్మీనారాయణ ,ఆర్.రాజశేఖర్,ఎన్. జగన్‌జోగి వెండి , నాగేష్ యాదవ్ , రవి , శ్రీనివాస్ గౌడ్, అడికే జనార్ధన్ , నిఖిల్, బాబురావు యాదవ్ , బీరప్ప , బిక్షపతి యాదవ్ , రావుల జగన్ , భాస్కర్ రెడ్డి, ఈ.వేణుగోపాల్ , రాఘవరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి రూ. 100501ల విరాళం అందజేత

★విరాళదాత మూడావత్ గబ్రునాయక్ ను సత్కరించిన అయ్యప్ప మాలధారణ భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో చేపట్టిన అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి మండల పరిధిలోని చాకలిదానిగుట్టతాండకు చెందిన యువనాయకులు మూడావత్ గబ్రు నాయక్ 100501 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం హనుమాన్ ఆలయంలో మాలధారణ చేపట్టిన భక్తులతో కలిసి గబ్రునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సన్నిదాన నిర్మాణానికి తనవంతు తోడ్పాటుగా లక్షా 501 రూపాయల విరాళం చెక్కును మాలధారణ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులు విరాళదాతను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా చాకలిదానిగుట్టతాండ సర్పంచ్ రాజునాయక్ అయ్యప్ప స్వాముల సన్నిదాన నిర్మాణానికి 51వేల రూపాయల విరాళం అందజేశారు. మాలధారణ భక్తులు సర్పంచ్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు రాజశేఖర్, సాంబయ్య, అంజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 ఆమనగల్లు పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రీన్ మేకర్ అసోసియేషన్ సభ్యులు చారిజబుల్ మైక్ సెట్ ను బహూకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడి పేద విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ సంస్థ సేవలు అందిస్తుందని,తమ సేవా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటయ్య అసోసియేషన్ సభ్యులు సురేష్ కుమార్ రవి కిరణ్ మల్లేష్ లక్ష్మణ్ నరసింహ రంగారావు దినేష్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 19 : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని.. అలాగే నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పోలేపల్లి, సింగంపల్లి, శెట్టిపల్లి, మాలెపల్లి సర్పంచ్ లు గోదాదేవి సత్యం, బలరాం, ప్రేమలత నరసింహ కోరారు. గురువారం వారు ఆమనగల్లులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా ఎదిగిన కసిరెడ్డి నారాయణరెడ్డి నిస్వార్థంగా ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చి మచ్చలేని నేతగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృాఎద్ధి చెందుతుందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇస్తే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వీరు ఎంతో అభివృాఎద్ధి చేస్తారని వారన్నారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో నారాయణరెడ్డి కి రేవంత్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఉదయ నగర్ కాలనీ చెందిన మారోజు గోదవరమ్మ మృాఎతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృాఎతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుడు నాగిళ్ళజగన్ చేతుల మీదుగా మృాఎతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, దార్ల వినోద్, వనం శేఖర్, గుజ్జరి శ్రీను, తదితరులుపాల్గొన్నారు.

## ఠాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



**బోళ్ల యాదగిరి ముదిరాజ్**

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కి ఎమ్మెల్సీ ఇవ్వాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యాక్షులు బోళ్ళ యాదగిరి ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ గత అసెంబ్లి ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉద్యమకారులను ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ని అదికారంలోకి తీసుకవచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని యాదగిరి ముదిరాజ్ అన్నారు. అధికార పార్టీ బిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఠాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ గెలిపే ముఖ్యంగా పనిచేసిన వారికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు గెలుపే ధ్యేయంగా బాలాజీ సింగ్ ప్రతి గ్రామంలో పర్యటిస్తూ గత ప్రభుత్వం పై పోరాటం చేశారని యాదగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## కొత్త రేషన్‌కార్డుల ప్రకటన హర్షణీయం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయనున్నట్లు ప్రకటించడం హర్షణీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్‌కుమార్ అన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రేషన్ బియ్యం రాక తిండిలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారని, కూతురు వివాహం చేస్తే ఆమె వివరాలను రేషన్‌కార్డుల నుంచి తొలగించిన అధికారులు అత్తగారిం ఇంట్లోగల రేషన్‌కార్డులో నమోదు చేయలేకపోయారని తద్వారా ఎంతో మంది లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మారడంతో రేషన్‌కార్డుల మంజూరుపట్ల కదలిక వచ్చిందని, ఇప్పటికైనా నిరుపేదలు రేషన్‌కార్డులు రావడం హర్షణీయమన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహనికి డోకూరి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మండల పరిదిలోని మాధాయిపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గుళ్ళ మణెమ్మ యాదయ్య దంపతుల కుమార్తె రజిత వివాహం నిశ్చయం కాగా మణెమ్మ యాదయ్యల ఆర్థిక పరిస్థితి స్థానిక నాయకులు బయ్య రవికుమార్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రజిత వివాహానికి తన వంతు సహకారంగా స్థానిక నాయకుల ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సాహయం అందజేశారు. అదేవిధంగా గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆయిల్ రాఘవేందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలు ఆర్థిక సాహయం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ గ్రామ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, స్థానిక నాయకులు భయ్యా రవికుమార్, చిలకం ఆంజనేయులు, టి భాస్కర్, వార్డు సభ్యులు ఎం. ఎల్లయ్య, నాయకులు చిలకం రామస్వామి, ఎం.అశోక్, సి రవి, బి అంజయ్య, సి రవి, కోనేటి దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తుకు ఆహ్వానం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) : చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి గురువారం ఓ ప్రకనటలో తెలిపారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో పనిచేసేందుకు ఒక అటెండర్, ఒక వాచ్‌మెన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు కోరడం జరిగిందన్నారు. ఈ పోస్టుల దరఖాస్తుకు 10వ తరగతి పూర్తి చేసిన వారు అర్హులని, ఉద్యోగంలో చేరిన వారికి ప్రతి నెల వేతనం రూ.9750 ఇవ్వడం జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంకు చెందిన వారై ఉండాలని, అసక్తి ఉన్నవారు ఈనెల 26వ తేది వరకు చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9100439368లకు సంప్రదించాలన్నారు.

# లావణ్య విచక్షణ కోల్పోయి మాట్లాడుతుంది

## దేవేందర్ రెడ్డిని మించిన రౌడీ లేనేలేడు : మెదక్ కాంగ్రెస్ నాయకులు ఆరోపణ.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బిఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక మెదక్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య విచక్షణ కోల్పోయి మాట్లాడుతుందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు మెదక్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్ రెడ్డిని మించిన రౌడీ లేనే లేదని వారు ఆరోపించారు ఫారెస్ట్ వాయిలెన్స్ ఆక్ట్ లో కేసులు నమోదు కాబడి అరెస్టు అయిన వ్యక్తి కోసం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రోడ్ ఎక్కడం విడ్డూరంగా ఉందని అన్నారు గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు జీవన్ రావు సురేందర్ గౌడ్ బుజ్జ పవన్ శ్రీకాంత్ నాగరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు మండలం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త శాప సాయిలు గతంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ, భర్త దేవేందర్ రెడ్డ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య లఅండదండలతో అటవీశాఖ భూములను అక్రమంగా ఆక్రమించుకున్నాడని వారి ప్రభుత్వ హయాంలోనే కేసులు నమోదయ్యాయి అన్నారు నాడు వారి అండదండలతో అరెస్టు కాకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఇన్ని రోజులు సాప సాయిలు యదేచ్చగా బయట తిరిగారన్నారు గతంలో మాజీ ఎమ్మెల్యే పద్మ అధికారుల పై ఒత్తిడి తెచ్చి భూముల అన్యాకంతం దౌర్జన్యాలను చేసిన వారిని కాపాడుతూ వచ్చారన్నారు ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో అధికారులు చట్టపరంగా చేయాల్సిన పనులు చేస్తుంటే అధికారాన్ని దుర్వినియోగం చేసిన నాటి నాయకులే ఇప్పుడు అధికారులు తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు శాప సాయిలు పై 2020 సెప్టెంబర్ 17వ తేదీన ఫారెస్ట్ వాయిలెంట్ ఆక్ట్ ప్రకారం అటవీ భూమిని ఆక్రమించాడని కేసు నమోదు చేశారన్నారు ఇటీవల కాలంలో ఆ ప్రాంతానికి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సాప సాయిలను పరిశీలించేందుకు వెళితే బీట్ ఆఫీసర్ పై శాప సాయిలు దాడి చేశారన్నారు ఈ దాడి విషయమై బీట్ ఆఫీసర్ హవే లింగాపురం పోలీస్ స్టేషన్ లో డిసెంబర్ 10న ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఫిర్యాదు పొందిన పోలీసులు సాపసాయిలపై కేసు నమోదు చేశారన్నారు ఇలాంటి కబ్జాలు ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్టపరంగా అధికారులు చర్యలు తీసుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే పై అసభ్య పదజాలంతో ఆరోపణలు చేస్తున్న వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారు.లావణ్య దంత అవినీతి చరిత్రే.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య దంత అవినీతి చరిత్రని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు ఆమె టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తన సొంత గ్రామమైన బొల్లారం బాలనగర్ లో గిరిజనుల భూములను లాక్కోవడం దౌర్జన్యాలకు పాల్పడడం గిరిజనులపై కేసులు పెట్టించడం వంటి అనేక దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు సీలింగ్ యాక్ట్ లో పంపిణీ చేసిన భూములన్నింటినీ లావణ్య గిరిజనుల వద్ద నుండి దౌర్జన్యం గా లాక్కొని తన బంధువుల పేరుపై పట్టాలు చేయించుకున్నారని ఆరోపించారు లావణ్య రెడ్డి భూ కబ్జాలపై దౌర్జన్యాలపై గతంలో పత్రికలలో వార్తలు ప్రచురిస్తే జర్నలిస్టులను సైతం బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హోదాలో ఉన్న ఆమె విచక్షణ కోల్పోయి రోడ్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.దేవేందర్ రెడ్డి ని మించిన రౌడీ మెదక్ జిల్లాలోనే లేరని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు మెదక్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న ఇసుక మాఫియా భూదంధాలపై ఎవరు ప్రశ్నించిన దౌర్జన్యాలకు పాల్పడ్డారని కోనాపూర్ సొసైటీలో రెండు కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ దేవేందర్ రెడ్డి ఆయన చైర్మన్ పదవిని సహకార శాఖ తొలగిస్తే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని అన్నారు త్వరలోనే హైకోర్టులో ఆ స్టే పై పిటిషన్ వేయనున్నట్లు వారి పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే పద్మ ఆమె భర్త దేవేందర్ రెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డిల దౌర్జన్యాలు భూ దందాలపై కలెక్టర్ స్థాయిలో ఉన్నతాధికారుల కమిటీ వేయించి పూర్తి విచారణ జరిపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్కు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సూచించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఆవారి శేఖర్ నాగరాజు నోముల శ్రీకాంత్ మున్నా తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు జేయాన్-1 వేరియంట్ తో అప్రమత్తంగా ఉండాలి

## : జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; బుదవారం నాటికి మెదక్ జిల్లా లో ఎటువంటి కరోన కేసులు నమోదు కాలేదనీ,మెదక్ జిల్లాలో నీ మెదక్, రామాయంపేట ,తూప్రాన్ ,నర్సాపుర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లలో కరోన వార్డ్ లు ఏర్పాటు చేశామని, 270 ఆక్సిజన్ బెడ్స్ సిద్దంగా ఉన్నాయన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు కరోన వైరస్ ఓమిక్రాన్ గా రూపం మార్చుకొని జేఎన్ -1 వేరియంట్ గా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈ వేరియంట్ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, చిన్నపిల్లలు, గార్భిణీలు, వృద్దులలో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రి లో సిబ్బంది మాస్క్ లు,గ్లౌజ్ లు ధరించలన్నరు. ప్రజలు గతం లో మాదిరిగా కరోన ముందు జాగ్రతలు తీసుకోవాలన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మెదక్ చర్చి కి ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని వారికి తగిన జాగ్రత్తలు పాటించేలా సూచికలు ఏర్పాటు చేస్తామన్నారు.

క్రిస్మస్ జాతర సమయంలో వైరస్ తీవ్రత పెరగకుండ చూసేందుకు వైద్య అధికారులకు సూచించారు. ఔషదాలు ఆక్సిజన్ సిలిండర్లు వెంటిలేటర్లు కొరత లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించాలి.



దగ్గు,జలుబు,జ్వరం లక్షణాలు ఉంటే దగ్గలలోని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి ,వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు సూచనలు పాటించి ఆరోగ్యన్ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డి ఎం హెచ్ ఓ చందు నాయక్ డి సి హెచ్ ఓ, డాక్టర్, చంద్ర శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం గణపతి గూడెం గ్రామంలో ఈనెల 25, 26 తేదీలలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగన్, ఎంపీటీసీ మమతా బిక్షపతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ కళాశాల సృజన టెక్ ఫెస్ట్ 2023 జిల్లా స్థాయి పోటీలు




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మెదక్ లో గురువారం నిర్వహించిన సృజన టెక్ ఫెస్ట్ ? 2023 జిల్లా స్థాయి పోటీలు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహించబడ్డాయని ప్రిన్సిపాల్ డాక్టర్. సువర్ణలత తెలిపారు. ఇందులో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మెదక్, ఖిఖి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జహీరాబాద్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల సిద్ధిపేట కళాశాలలు పాల్గొన్నాయి. ప్రతీ కళాశాల నుంచి 6 గురు విద్యార్థులు తమ తమ నమూనాలు ప్రదర్శించారు.ఈ జిల్లా స్థాయి పోటీలలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మెదక్ వారి స్మార్ట్ విల్లేజ్ అనే ప్రాజెక్టు కు ప్రథమ బహుమతికి ఎంపికై, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాదించినది.ఇట్టి కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా . రాజేందర్ రావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ వెల్దుర్తి మండలం, మెదక్ జిల్లా , మరియు బాలచందు అసిస్టెంట్ ప్రొఫెసర్ బి వి ఆర్ ఐ టి కళాశాల నర్సాపూర్ గార్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ పుణ్యవతి హెచ్సీఈఎస్ , కళాశాల సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

## ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలకు సూచించారు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం ఈ ఆర్ వో లు, ఏ ఈ ఆర్ వో లు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నీర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఫారం 6 ,7, 8 లుఏ రోజు కారోజు డిస్పోజల్ చేయడంపై ఈ ఆర్ ఓ లు దృష్టి సారించాలన్నారు. ఫోటో ఎలక్టోరల్ రోల్ కు సంబంధించి, పెండింగ్ దరఖాస్తులన్ని పరిష్కరించాలని, ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే పంపాలని తెలిపారు.సెక్టోరల్ అధికారులు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వివిటి, అసిస్టెంట్ వ్యయ పరిశీలకుల వివరాల ప్రతిపాదనలు పంపాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశం నిర్వహించి ఈ ఆర్ ఓ లాగిన్ లో ఫోటోలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి రేట్ చార్ట్ ను ఫైనల్ చేయాలని, స్ట్రాంగ్ రూమ్స్,డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ సెంటర్ల ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, ఎన్నికలు విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.